

తొలకరి రాకతో రైతన్నలు పొలం బాట పట్టారు. ముందుగానే వేసవి దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు విత్తనాలు వేయడం ప్రారంభించారు. బషీరాబాద్ మండలంలోని జీవన్గి, గొట్టిగఖుర్దు, కొర్వి చెడ్, మైల్వార్, నవాంద్గీ తదితర ప్రాంతాల్లోని నల్లరేగడి భూముల్లో మహిళా కూలీలు పత్తి విత్తనాలు విత్తుతుండగా 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మనిపించింది.

- బషీరాబాద్, మే 30 (ఆంధ్రజ్యోతి)

ఆశల విత్తు...



తూకంలో మోసాలను సహించం

» డీఎస్‌వో మోహన్‌బాబు

ధారూరు, మే30(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాగసమందర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు శుక్రవారం పరిశీలించారు. కాసేపు రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉందని తూకంలో తరుగు తీస్తున్నారని రైతులు డీఎస్‌వోకు ఫిర్యాదు చేశారు. 40 కిలోల సంచికి 42.5 కిలోలు తూకం వేస్తున్నారని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన తూకంలో మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి యాదయ్యను హెచ్చరించారు. తడిసినా, తేమ ఎక్కువ వచ్చినా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మిల్లర్లతో మాట్లాడుతామని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని తాండూర్, సంగారెడ్డి మిలుల్లకు తరలించాలని సూచించారు.

మూడు నెలల బియ్యం ఒకేసారి..

» మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, మే 30(ఆంధ్రజ్యోతి): మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏఎస్‌ఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, రేషన్ డీలర్లు, స్టేజ్ - 1, స్టేజ్ - 2 కాంట్రాక్టర్లతో సమావేశమయ్యారు. మూడు నెలలకు సంబంధించి సన్న బియ్యం పంపిణీ చేయనున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్టాక్ నిల్వలు, విధివిధానాలపై డీఎం సుగుణబాయి, డీఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి చర్చించారు. జిల్లాలో 618 రేషన్ షాపులుండగా, మూడు నెలలకు 32,933.198 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సరిపడా సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ డాలర్లు సమయపాలన పాటిస్తూ తగినంతగా నిల్వలు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. స్టాక్ వివరాలను రోజువారీగా నివేదించాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమన్వయంతో పనిచేసి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సివిల్ సప్లయ్ డీటీలు శ్రీనయ్య, శ్రీపాల్, ఏఎస్‌వోలు సంధ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి వంద రోజుల ప్రోగ్రాం

» మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి

తాండూరు, మే 30(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీల్లో జూన్ 2 నుంచి వంద రోజుల ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) డైరెక్టర్ టీకే శ్రీదేవి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవన్ సర్వేను చేపట్టాలని, మున్సిపాలిటీల ఆదాయ పెంపుపై దృష్టి పెట్టాలన్నారు. అమృత్ ప్రోగ్రాం, భవన్ సర్వే, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ప్రతి నల్లా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో అమృత్ 2.0 ద్వారా స్ట్రీట్ వెండార్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.



పేదల సొంతింటి
కల సాకారం
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి 4

తాండూరులో ఆక్రమణల
తొలగింపు 5

పంచాయతీల్లో సరిపడా కార్మికులు లేక పారిశుధ్య సమస్యలు పేరకుపోతున్నాయి. దీన్ని గుర్తించిన ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మున్సిపాలిటీల్లో మాదిరిగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పల్లెల్లో జోన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించడం, తడి, పొడి వ్యర్థాల నిర్వహణ, మురుగు కాల్వలు, రోడ్ల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రతి గ్రామాన్ని నివాస గృహాలు, విస్తీర్ణం, కార్మికుల సంఖ్య ఆధారంగా ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తారు. చిన్న పంచాయతీలైతే కనీసం రెండు, పెద్ద పంచాయతీలైతే నాలుగు జోన్లు ఏర్పాటు చేయనున్నారు.



స్వచ్ఛతకు సన్నాహాలు!

పంచాయతీల్లోనూ పారిశుధ్య జోన్లు

- గ్రామ విస్తీర్ణం, ఇళ్ల ఆధారంగా ఏర్పాటు
- స్వచ్ఛతా కార్యక్రమాలు మెరుగుపడేలా చర్యలు
- అదనపు ఆదాయానికి సేంద్రియ ఎరువు తయారీ



వికారాబాద్, మే 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జోన్ల విధానంతో గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీల్లో పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ఫిబ్రవరి 2024 నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. పారిశుధ్య పనుల నిర్వహణతోపాటు కనీస వసతుల కల్పన అంతంతమాత్రంగానే ఉంటోంది. పరిశుభ్రతా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించకపోయినా, తాగునీటి సరఫరాలో లీకేజీలు ఏర్పడినా ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. స్వచ్ఛతా కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేందుకు పారిశుధ్య జోన్ల విధానం అమల్లోకి తీసుకువచ్చింది.

రొటేషన్ పద్ధతిలో పారిశుధ్య పనులు

జిల్లాలో 20 మండలాల పరిధిలో 594 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పారిశుధ్య జోన్ల ప్రకారమే గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పంచాయతీల్లో జోన్లు ఏర్పాటు చేసి, ఏయే ప్రాంతాలు ఏయే జోన్లకు వస్తాయనే మ్యాప్‌లు ఇప్పటికే రూపొందించారు. ఒక్కో పంచాయతీలో ఒకటి, రెండు నుంచి ఆరు జోన్ల వరకు

మిగతా 6వ పేజీలో...

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

» జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



పూడూరులో మాట్లాడుతున్న డీఈవో రేణుకాదేవి

పూడూరు/వికారాబాద్, మే 30, (ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. పూడూరు మండలం తెలంగాణ మోడల్ స్కూల్‌లో సామర్థ్య నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం డీఈవో, ఉపాధ్యాయులు ముఖ్య అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో స్టేట్ ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్ కోయ వెంకటేశ్వరయ్య, ఎస్‌ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరయ్య, మండల విద్యాధికారి, డైరెక్టర్ సాయిరెడ్డి, ఏఎంఏ రామ్, డీఆర్పీ బాల్‌రాజ్, వెంకటయ్య, రవికుమార్, లాలయ్య, శివకుమార్, రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

మానవ అక్రమ రవాణాను అరికట్టాలని డీఈవో రేణుకాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలోని కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మానవ అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే 1098, 100, 181, 1930 నంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, సుప్రియ, శ్రీదేవి పాల్గొన్నారు.



రోడ్డు నిర్మించాలని రోడ్డెక్కి..

పరిగి, మే 30 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని సుల్తాన్‌నగర్, ఎర్రగడ్డపల్లికి రోడ్డు వేయాలని కోరుతూ రెండు గ్రామాల ప్రజలు శుక్రవారం ఆందోళనకు దిగారు. మెయిన్ రోడ్డు సుల్తాన్‌పూర్ కమాన్ దగ్గర నుంచి ఎర్రగడ్డపల్లి వరకు రోడ్డు అధ్వానంగా తయారైందని, నిధులు మంజూరై శంకుస్థాపన చేసినా పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. సుల్తాన్‌రగర్ కమాన్ దగ్గర బైఠాయించడం తో రాకపోకలు స్తంభించాయి. పోలీసులు, కమిషనర్ వెంకటయ్య, ఎస్‌ఐ సంతోష్ అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ త్వరలో పనులు ప్రారంభింబిస్తామని తెలిపారు.



ఆలయ ప్రాంగణంలో రథాన్ని లాగుతున్న భక్తులు



వైభవం.. రేణుకా ఎల్లమ్మ రథోత్సవం

- ఆకట్టుకున్న సిడే, మహిళల బోనాలు
- ఆధ్యాత్మికతను సంతరించుకున్న కొత్లాపూర్
- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు

తాండూరు రూరల్, మే 30(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, కర్ణాటక సరిహద్దులోని తాండూరు మండలం కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయ రథోత్సవం, సిడే శుక్రవారం కనుల పండువగా సాగింది. ఆలయ కమిటీ చైర్మన్ నవీన్‌రెడ్డి ఇంటి నుంచి అమ్మవారిని పల్లకీలో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో

మిగతా 6వ పేజీలో...

రసీదు లేకుండా విత్తనాలు కొనొద్దు

» జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి

పూడూరు, మే 30, (ఆంధ్రజ్యోతి): రసీదులు లేకుండా రైతులు విత్తనాలు కొనుగోలు చేయొద్దని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పూడూరు మండలం కుత్బుల్లాపూర్ గ్రామంలో వ్యవసాయాధికారి మోహన్, డివిజన్ అధికారి లక్ష్మీకుమారి, వ్యవసాయాధికారి తులసీరాంతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొంతమంది రైతుల వద్ద నుంచి గడ్డిమందు తట్టుకునే పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. ల్యాబ్ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గడ్డిమందు తట్టుకునే పత్తి విత్తనాల వల్ల జరిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చెన్‌గోముల్ ట్రైనీ ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది, ఏఈవోలు పాల్గొన్నారు.



రైతుల నుంచి విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు

» వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, మే 30 (ఆంధ్రజ్యోతి): జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా చేయాలన్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద, సభాస్థలి వేదికను పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ, గ్రామ పంచాయతీ అధికారులకు నియామకపత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలో పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అదనపు ఎస్పీ టీవీ హన్మంత్‌రావు, ఆర్డీవో వాసుచంద్ర పాల్గొన్నారు.

తునికాకు.. కూలీకి గ్రహపాటు

- కూలి డబ్బుల చెల్లింపుల్లో జాప్యం
- 3.04 లక్షల కట్టలకు రూ.10.05 లక్షల పెండింగ్
- ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కూలీలు



ధారూరు, మే30(ఆంధ్రజ్యోతి): ధారూరు అటవీ రేంజ్ పరిధిలో తూనికాకు సేకరించిన తమకు కూలి డబ్బులు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని శుక్రవారం తూనికాకు కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. తూనికాకు సేకరణ ప్రారంభమయినప్పటి నుంచి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, కూలి డబ్బుల కోసం కల్లెదారుల ఇంటి చుట్టూ తిరుగుతున్నామని వాపోయారు. తూనికాకు కట్టకు రూ.3.30లు చొప్పున చెల్లిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి ఇప్పటివరకు 3,04,600 తూనికాకు కట్టలను కూలీలు సేకరించారు. దీనికి సంబంధించి రూ.10.5లక్షలు కూలీల ఖాతాల్లో జమ కాలేదు.

ఆకు సేకరణ జరిగిందిలా..

ధారూరు రేంజ్ పరిధిలో గడ్డమీది గంగారానికి చెందిన 25మంది కూలీలు 66,500 తునికాకు

మిగతా 6వ పేజీలో...

పేదల సొంతింటి కల సాకారం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి



ప్రొసీడింగ్ అందజేస్తున్న రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట్, మే 30(ఆంధ్రజ్యోతి): పేదల సొంతింటి కలను ప్రభుత్వంసాకారం చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఏర్పుమళ్ల గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు. ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినోద్‌గౌడ్, హౌసింగ్ డీఈ చందర్, ఏఈ వరుణ్, పీఏసీఎస్‌చైర్మన్ జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ

దుద్యాల: మండలంలోని సంద్రకుంట తండాలో రూ.41లక్షలతో పాఠశాల భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆకారం వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, వెంకట్రాములుగౌడ్, సీతారాంనాయక్, రవినాయక్, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



వంశీచంద్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, నాయకులు

వంశీకి ఘన సన్మానం

కడ్తాల్, మే 30(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ డీలిమిటేషన్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కడ్తాల మండల కేంద్రానికి వచ్చిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, పార్టీ నేతలు వంశీచంద్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బీక్యానాయక్, బీచ్యానాయక్, చందోజీ, కృష్ణనాయక్, జగన్, జంగారెడ్డి, రామకృష్ణ, తులసీరామ్ నాయక్, పాలకుర్ల రాములు, ఫరీద్, వెంకటేశ్, లక్ష్మయ్య, కృష్ణ, శ్రీను, రవి, ఇమ్రాన్‌బాబా, రాజేందర్, నరేందర్, శేఖర్‌గౌడ్, అశోక్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా నిరంజన్‌రెడ్డి



ఆదిభట్ల, మే 30(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డిని నియమిస్తూ అధిష్ఠానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మర్రి నిరంజన్‌రెడ్డికి నియోజకవర్గ నాయకులు అభినందనలు తెలిపారు. అధిష్ఠానం తనపై నమ్మకంతో క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు సంతోషంగా ఉందని నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. పార్టీ బలోపేతానికి, క్రమశిక్షణకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రహదారి గుంతలమయం

కొడంగల్ రూరల్, మే 30 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ నుంచి కర్ణాటక రాష్ట్రం చించోలి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి(ఎన్‌హెచ్ 167-ఎన్) పనులు కొన్నినెలలుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కొడంగల్ నుంచి తాండూర్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ఒకవైపు జరుగుతుండగా మరోపక్క వైపు వాహనాలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు కల్వర్టుల నిర్మాణాలు అసంపూర్తిగా నిర్మించారు. కొడంగల్ శివారులో రోడ్డు మధ్యలో నీరు నిలిచి పెద్దగుంతలు ఏర్పడడంతో భారీ వాహనాలు గుంతలను దాటుకుని ప్రయాణించాలంటే డ్రైవర్లు తలలు పట్టుకుంటున్నారు. వారం రోజులుగా కురిసిన వర్షాలకు కొడంగల్ శివారులో రోడ్డులో పెద్ద గుంత ఎర్పడడంతో ద్విచక్రవాహనదారులు ఒకరిద్దరు ప్రమాదానికి గురయ్యారు. చుట్టుపక్కల పొలాలకు వెళ్లేవారు ఒకరు చెట్టు కొమ్మలను పెట్టి రోడ్డుమధ్యలో ఎర్పడిన గుంత దగ్గర ఉంచడంతో వాహనదారులు పక్క నుంచి వెళ్తున్నారు.





కొడంగల్- తాండూర్ రోడ్డు మార్గం రైస్‌మిల్ సమీపంలో రోడ్డు ఇలా

దినసరి కార్మికులకు

వేతనాలు చెల్లించాలి

● వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, మే 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విభాగాల్లో వేతన సవరణ కమిటీ పరిగణనను బట్టి దినసరి కార్మికులకు జీతభత్యాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఉద్యోగ వేతన స్థిరీకరణ(ఎన్ఎంఆర్)పై వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న హాజరు పట్టిక (ఎన్ఎంఆర్)లో లేని కార్మికులకు వేతన సవరణ కమిటీ సిఫారసు మేరకు కనీస వేతనాలను అందించాలన్నారు. నైపుణ్యం, నైపుణ్యంలేని పాక్షిక నైపుణ్యం కలిగిన దినసరి కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాల పెంపునకు అనుగుణంగా అందించాలన్నారు. గ్రామీణ, మునిసిపల్ పరిధిల్లో పనిచేసే కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ వాల్యానాయక్, డీహెచ్ఎస్‌వో సత్తార్, డీఎంహెచ్‌వో వెంకటరవణ, విద్యుత్ శాఖ ఎస్ఐఈ రవి ప్రసాద్, డీటీసీడీవో ఉపేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



ఆలయ నిర్మాణ శంకుస్థాపనలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

గ్రామాల అభివృద్ధికి కృషి

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, మే 30(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. మంచాల మండల పరిధి బండలేమూర్‌లో రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, రూ.4లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రూ.50లక్షల నిధులతో నిర్మితమయ్యే శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళతామని చెప్పారు. మొదటి విడతలో మంజూరయ్యే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులందరూ నిర్మాణాలు పూర్తిచేసుకోవాలన్నారు. విడతల వారీగా అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, మంగ శ్రీనివాస్, జంగయ్యాయాదవ్, వెంకటేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ జయమ్మ, ఎల్లేష్, ఎడమ నరేందర్‌రెడ్డి, మార సురేష్, మాసయ్యగౌడ్, రాజేష్, శేఖర్, మధుసూధన్‌రెడ్డి, ప్రేమాకర్‌రెడ్డి, వింజమూరి రాంరెడ్డి, బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, శివ, వెదిరె సికిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

వికారాబాద్, మే 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేటు రూ.600 చేయాలని, 200రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. తాండూరు బైపాస్ రోడ్డు బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, కొడంగల్ ప్రాంతంలో భూముల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, సుదర్శన్, సతీష్ పాల్గొన్నారు.

కార్యకర్తలపై చేయివేస్తే ఊరుకునేది లేదు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి



మల్లేష్ పటేల్‌ను పరామర్శిస్తున్న రాజశేఖర్‌రెడ్డి తదితరులు

పూడూరు, మే 30 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలపై చేయివేస్తే ఊరుకునేది లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. భూతగాదాల నేపథ్యంలో బీజేపీ నాయకుడు పూడూరు మల్లేష్ పటేల్‌పై కేసు నమోదైన విషయం తెలుసుకున్న రాజశేఖర్‌రెడ్డి శనివారం పూడూరు మండల బీజేపీ అధ్యక్షుడు రాఘవేందర్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నాయకులపై అధికార పార్టీ నాయకులు అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోమన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించకుండా ప్రజలకు న్యాయం చేయాలని, అధికార పార్టీకి వత్తాసు పలికితే పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ఆమనగల్లు, మే 30(ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏవో శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. విత్తన డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ఎరువుల, విత్తనాల దుకాణాలను సందర్శించి రికార్డులు, విత్తనాల, ఎరువుల నిల్వలను పరిశీలించారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఏవో శ్రీనివాస్‌గౌడ్



పూజలో ఎమ్మెల్యే యాదయ్య

దైవచింతన కలిగి ఉండాలి

» చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, మే 30(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని తంగడ్‌పల్లిలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి రాజగోపుర కలశ ప్రతిష్ఠ, స్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే యాదయ్య శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవనామస్మరణతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అర్చకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సంఘం అధ్యక్షుడు ఖాజాపాష

రైతు కాలనీ రోడ్డును అభివృద్ధి చేయండి

షాద్‌నగర్, మే 30(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీ రోడ్డును అభివృద్ధి పర్చాలని కాలనీ సంక్షేమం సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం అధ్యక్షుడు ఎండీ ఖాజాపాషా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కోటమైసమ్మ చారిత్రక దేవాలయంగా వెలసిన ఈ ప్రాంతంలో కాలనీ ప్రధాన రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణంలోని వెంకటేశ్వర, తిరుమల కాలనీలలో కూడా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



కుర్మిద్ద ఉన్నత పాఠశాలకు చేరిన పాఠ్యపుస్తకాలు

యాచారం మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు

యాచారం, మే 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలలకు శుక్రవారం 16,354 పాఠ్యపుస్తకాలు చేరాయి. మండలంలో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 6 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, 31 ప్రైమరీ పాఠశాలలున్నాయి. ఈమేరకు పాఠశాలలు తెరవగానే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ఎంఈవో పాండురంగారెడ్డి తెలిపారు. బడిబాట కార్యక్రమం కూడా చేపడుతున్నామని ఆయన చెప్పారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

శంషాబాద్ రూరల్, మే 30 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు గణేశ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పగిస్తే అన్యాయం జరుగుతోందని, అలా చేస్తే పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజేందర్, రాములు, కల్పన, జయమ్మ, లావణ్య, రజిత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే

రెవెన్యూ సదస్సులు

శామీర్‌పేట, మే 30 (ఆంధ్రజ్యోతి): రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే కొత్త భూభారతి రెవెన్యూ చట్టప్రకారం ప్రభుత్వం త్వరలో రెవెన్యూ సదస్సులను నిర్వయించనున్నట్లు తహసీల్దార్ యాదగిరిరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 3వ తేదీన ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4గంటల వరకు మండలంలోని పోతాయిపల్లి, యాడారం గ్రామాల్లో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 4న మందాయిపల్లి, అంతాయిపల్లి, 5న పొన్నాల్, లాల్‌గడి మలకపేట గ్రామాల్లో, 6న బొమ్మరాశిపేట, తుర్కపల్లి, 9న శామీర్‌పేట, అలియాబాద్ గ్రామాల్లో, 10న శామీర్‌పేట, మురహరిపల్లి గ్రామాల్లో, 11న తూంకుంట, మజీద్‌పూర్ గ్రామాల్లో, 12, 13న దేవరయాంజాల్, సింగాయిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు.

ఎకరాకు రూ.50 లక్షలు చెల్లిస్తేనే భూములిస్తాం

● తేల్చిచెప్పిన పోలెపల్లి రైతులు ● డీ-82 కాల్వ భూసేకరణకు అభిప్రాయ సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ లలిత

ఆమనగల్లు, మే 30(ఆంధ్రజ్యోతి): ఎకరాకు రూ.50 లక్షల పరిహారం అందిస్తే తప్ప కాల్వల నిర్మాణానికి భూములు ఇవ్వమని పోలెపల్లి రైతులు అధికారులకు తేల్చి చెప్పారు. మార్కెట్‌లో ఎకరాకు రూ.కోటి ధర పలుకుతుందని.. తమకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ-82 ప్రధాన కాల్వకు అనుసంధానంగా నిర్మించే చిన్న కాల్వల నిర్మాణానికి భూసేకరణ నిమిత్తం శుక్రవారం ఆమనగల్లు మండలం పోలెపల్లి రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ లలిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాల్వల నిర్మాణానికి భూములు తీసుకునే రైతులతో అధికారులు అభిప్రాయ సేకరణ, అభ్యంతరాలు స్వీకరించారు. ఈమేరకు రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తహసీల్దార్ లలిత తెలిపారు. డీటీ సంపత్, ఎస్సై వెంకటేశ్, మాజీ సర్పంచ్ బాల్‌రామ్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌లో డాక్టర్లు.. డిప్రెషన్‌లో రోగులు

కమ్యూనిటీ ఆస్పత్రిలో వైద్యుల కొరత

» 45 పోస్టులకు గాను 24 మందే సిబ్బంది

» సగానికి పడిపోయిన కాన్పులు!

» ఆరుగురు గైనకాలజిస్టులకు అందుబాటులో ఇద్దరే.. అందులో నేడు ఒకరు ఉద్యోగ విరమణ

» డిప్యూటేషన్‌లో 8మంది వైద్య నిపుణులు

» తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఆస్పత్రి సూపరింటెండెంట్ విష్ణువర్ధన్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మే 30(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సిబ్బంది లేక రోగులు ఇబ్బందులు పడుతుంటే ఉన్న వైద్యులూ ఇక్కడ పనిచేయడం ఇష్టంలేక తమకు నచ్చిన ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. దాంతో ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా వివిధ విభాగాలకు సంబంధించిన వైద్యులు డిప్యూటేషన్లపై వెళ్లడం వల్ల పేదలు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నారు. ఒక పక్క 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా ఉన్నతీకరించినా రోగులకు మాత్రం సరైన వైద్యం అందడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కారు ఆస్పత్రుల్లో ఉన్న వైద్యుల కొరతను దృష్టిలో పెట్టుకొని కొంతమంది వైద్యులు తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఆస్పత్రులకు డిప్యూటేషన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలాగోలా వైద్యులను నియమించాలన్న ఉద్దేశంతో వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు పెట్టుకున్న డిప్యూటేషన్లకు అంగీకారం తెలిపినట్లు సమాచారం.

సగానికి పైగా తగ్గిన కాన్పులు!

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో గైనకాలజిస్టుల కొరత వల్ల కాన్పుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గత రెండు నెలల క్రితం వరకు నెలకు 100 కాన్పులు జరిగితే.. ప్రస్తుతం ఆ సంఖ్య 45కు చేరుకుంది. కమ్యూనిటీ ఆస్పత్రికి ఆరుగురు గైనకాలజిస్టులను కేటాయిస్తే.. నలుగురు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఇందులో డాక్టర్ మాధవిలత కొండాపూర్‌కు, డాక్టర్ సౌమ్యశ్రీ (కాంట్రాక్టు) మహేశ్వరం, డాక్టర్ హసీమ్ జహాన్ హైకోర్టులోని ఆస్పత్రికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. మరో గైనాకాలజిస్టు డాక్టర్ సమీనబేగం(హజ్ మక్కా)లో రెండు నెలల పాటు సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే డిప్యూటేషన్ పంపించింది. జూన్ నెలాఖరు వరకు తిరిగి రానున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇద్దరు గైనకాలజిస్టుల్లో ఝాన్సీ నేడు(శనివారం) ఉద్యోగ విరమణ చేయడనుండటంతో ఇక ఆస్పత్రిలో ఒక్క గైనకాలజిస్టు మాత్రమే అందుబాటులో ఉండనుంది. అలాగే డెర్మటాలజిస్టు శిఖాసింగ్ వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి, పాల్మనాలజిస్టు డాక్టర్ శివరాహుల్ (కాంట్రాక్టు) కొండాపూర్, డిప్యూటీ జనరల్ మెడికల్ ఆఫీసర్ రాధిక ఇబ్రహీంపట్నం, ఐ స్పెషలిస్టు పద్మలత శంషాబాద్‌కు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇక్కడ ఆస్పత్రిలో వైద్యులు కొరత ఏర్పడి రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డిప్యూటేషన్‌లో స్పెషలిస్టులు

వివిధ రోగాలతో ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం కమ్యూనిటీ ఆస్పత్రికి వ్యాధులకు సంబంధించిన వైద్యులను నియమించింది. ఇందులో ఊపిరితిత్తులు, చర్మవ్యాధి నిపుణులు, ఐ స్పెషలిస్టు, డెర్మటాలజిస్టు, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లను కేటాయించింది. కానీ, వీరంతా డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాలకు వెళ్లడం వల్ల రోగులు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ సంబంధిత సిబ్బందిని మాత్రం నియమించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

డిప్యూటేషన్ల రద్దుకు చర్యలు

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో వైద్యులు డిప్యూటేషన్ వెళ్లడంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎవరిని అడిగి డిప్యూటేషన్లు ఇచ్చారని, ఎన్నాళ్ల నుంచి ఈ దందా జరుగుతుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్ అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సకల వసతులు కల్పిస్తుంటే వైద్యులు అందుబాటులో లేకపోవడం సమంజసం కాదన్నారు. ఎవరిని అడిగి డిప్యూటేషన్లు చేశారని మండిపడ్డారు. డిప్యూటేషన్లను రద్దుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

పరిగి వ్యవసాయ మార్కెట్‌లో మరమ్మతులు

త్వరలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

» ఏఎంసీ చైర్మన్ పరశురాంరెడ్డి



పరిగి మార్కెట్‌లో గుంతల్లో మట్టి వేయించి చదును చేయిస్తున్న ఏఎంసీ చైర్మన్ పఱురాంరెడ్డి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పరిగి, మే 30 (ఆంధ్రజ్యోతి): 'పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డు బురదమయం.. పట్టించుకోని అధికారులు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ఈనెల 21న ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.పరశురాంరెడ్డి మార్కెట్ యార్డు పరిసరాలను పరిశీలించారు. వెంటనే టిప్పర్లతో మట్టిని తెప్పించారు. నీళ్లు నిలుస్తున్న ప్రాంతాల్లో మట్టిని వేసి జేసీబీతో లెవలింగ్ చేయించారు. వర్షపు నీరు నిలవకుండా పనులు చేపట్టామని, ఇది తాత్కాలికమని తెలిపారు. త్వరలో సీసీబెడ్, ప్లాట్‌ఫాంలను నిర్మిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసి వ్యవసాయ మంత్రి తుమ్మల కలిశామని త్వరలో రూ.3కోట్ల నిధులు రానున్నాయని చెప్పారు. కొత్తగా మార్కెట్ కార్యాలయం, విశ్రాంతి భవనం, వాటర్ ప్లాంట్ తదితరులు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయకిషోర్, వ్యాపారులు వీరేశం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడుతున్న బాల్‌రాజ్

పనికి తగిన వేతనం ఇవ్వాలి

కందుకూరు, మే 30(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, వారికి పనికి తగిన వేతనం ఇవ్వాలని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆరోపించారు. శుక్రవారం నేదునూరు సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారంతో పాటు కనీస వేతన చట్టాలను అమలు చేయాలంటూ జూన్ 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెలో భాగంగా 39 జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్నిరంగాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీచర్లు సరస్వతి, వనజ, షాజహాన్, అనిత, సరస్వతి, కవిత, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌తో చర్చిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సౌకర్యవంతంగా నూతన మున్సిపల్ కార్యాలయం

ఘట్‌కేసర్, మే 30 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయానికి తరలించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అక్కడ సౌకర్యవంతంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని అన్నారు. ఘట్‌కేసర్ నూతన మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి కమిషనర్ భాస్కర్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఘట్‌కేసర్‌లోని పాత మున్సిపల్ కార్యాలయం ఇరుకుగా ఉండటంతో అనేక రకాలు ఇబ్బందులు ఉండేవని గుర్తుచేశారు. ఎట్టకేలకు మున్సిపల్ కార్యాలయం విశాలమైన భవనంలోకి మారడం వలన అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, దేవేందర్, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, అంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న రమేశ్

సీపీఐకి అండగా 'జన సేవాదళ్'

చేవెళ్ల, మే 30 (ఆంధ్రజ్యోతి) : సీపీఐకి అండగా ఉండేందుకు జన సేవాదళ్ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేశ్ తెలిపారు. జన సేవాదళ్ శిక్షణలో భాగంగా శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సత్యసాయి పాఠశాలలో కొనసాగుతున్న శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువకులు, విద్యార్థులు, మహిళలకు శిక్షణ ఇస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయటానికి కృషి చేయాలని, గూండాయిజం, రౌడీయిజం, అమ్మాయిలను వేధింపులకు గురిచేసే అల్లరిమూకలను నిర్మూలించేందుకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. దోపిడీకి పాల్పడుతున్న ప్రభుత్వాల తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సభ్యులు, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కె.రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణచారి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, నాయకులు మురళీమోహన్, సుధాకర్‌గౌడ్, కృష్ణగౌడ్, మక్బూల్, కరుణకుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో ఆక్రమణల తొలగింపు



జేసీబీతో అక్రమాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

తాండూరు, మే 30 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణం ఇందిరాచౌక్ నుంచి బస్టాండ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు ఉన్న ఆక్రమణలను పోలీస్‌ల సహకారంతో మున్సిపల్ సిబ్బంది తొలగించారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పోలీస్‌లతో కలిసి దుకాణాల ఎదుట అక్రమంగా నిర్మించిన కట్టడాలు, పైభాగంలో వేసుకున్న షెడ్లను జేసీబీతో తొలగించారు. కొంత మంది వ్యాపారులు స్వచ్ఛందంగా షెడ్లను తొలగించుకున్నారు. దీనిపై వ్యాపారుల్లో వ్యతిరేకత కనిపించింది. తాండూరు పట్టణం మీదుగా జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు అడ్డంకిగా ఉన్నాయని పేర్కొంటూ నిర్మాణాలను తొలగించారు. సైడ్ డ్రైన్ నిర్మించిన తర్వాత చాలా మంది దుకాణాదారులు షెడ్లు, చిన్నచిన్న నిర్మాణాలను ఏర్పాటు చేసుకున్నారు. రోడ్డు వెడల్పు తగ్గిందని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు అవుతున్నాయని తొలగించారు. అయితే అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించడం ఏంటని పలువురు వ్యాపారులు ప్రశ్నించారు. ఆక్రమణల కూల్చివేతలతో కొద్ది సేపు మున్సిపల్ సిబ్బందితో కొందరు వ్యాపారులు వాగ్వాదానికి దిగారు. పోలీసులు, అధికారులు నచ్చచెప్పి సముదాయించారు. కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

» బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శుభప్రద్ పటేల్

యాలాల, మే 30 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శుభప్రద్ పటేల్ విమర్శించారు. మండలంలోని జుంటుపల్లి వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. యాసంగిలో వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా, ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అరకొర కొనుగోలు కేంద్రాలు సక్రమంగా కొనసాగడం లేదని తప్పుబట్టారు. వర్షాలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అధికారులు ఎప్పుడు వస్తారో తెలియదు, ఎప్పుడు ధాన్యం తరలిస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ వడ్లను సరైన ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



జుంటుపల్లి కొనుగోలు కేంద్రం వద్ద ఆరబెట్టిన వడ్లను పరిశీలిస్తున్న శుభప్రద్ పటేల్



పనులు ప్రారంభిస్తున్న లావణ్య దేవేందర్‌యాదవ్

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

కొత్తూర్, మే 30(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. మున్సిపాలిటీలోని 7,8,9,10వ వార్డుల్లో రూ.20లక్షలతో నిర్మించితలపెట్టిన భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణాల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కొత్తూర్ మున్సిపాలిటీలో అంచలంచెలుగా సమస్యలను పరిష్కారిస్తున్నామని చెప్పారు. కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు నర్సింహగౌడ్, జయమ్మ జనార్దన్‌చారి, సోమ్లనాయక్, మాజీ సర్పంచులు జనిగె జగన్, జె.సుదర్శన్‌గౌడ్, నాయకులు యాదయ్య, గోపాల్‌గౌడ్, జె.శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, వీరమోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయాభివృద్ధికి కృషి

● ఎంపీ ఈటల రాజేందర్



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ ఈటల రాజేందర్

శామీర్‌పేట, మే 30 (ఆంధ్రజ్యోతి): తండా వాసుల కోరిక మేరకు సేవాలాల్ మహారాజ్ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో గల మల్లన్న తండాలో గురువారం తండా వ్యవస్థాపక నాయకుడు పూల్‌సింగ్ ఆధ్వర్యంలో సంత్‌సద్గురు సేవాలాల్ మహారాజ్, జగదాంబ భవానీ మాత, రాంరావ్ మహారాజ్ 3వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. రెండోరోజు శుక్రవారం తండాలోని మహిళలు ఆ ఆలయంలోని జగదాంబ భవానీమాతకు భారీఎత్తున అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూల్‌సింగ్ ఎంపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు కృష్ణగౌడ్, రాజిరెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, సతీష్, శివరాజిరాజు, శ్రీనివాస్, కిశోర్ పాల్గొన్నారు.

వైభవం.. రేణుకా ఎల్లమ్మ రథోత్సవం

(మూడో పేజీ తరువాయి)



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



రథంతోపాటు సిడే లాగుతున్న భక్తులు

సిడేతోపాటు రథాన్ని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారి జయజయ ధ్వానాల మధ్య భక్తులు, యువకులు రథాన్ని లాగారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ ప్రధాన ఘట్టాలను తిలకించేందుకు కర్ణాటక, తెలంగాణాతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. జాతర సందర్భంగా కరన్‌కోట్ ఎస్‌ఐ విఠల్‌రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ జాతరను పురస్కరించుకుని తాండూరు ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పునఃనిర్మాణ దాత, కర్ణాటక విద్యాశాఖ మాజీ మంత్రి అరవింద లింబావళి, కర్ణాటక ఎమ్మెల్యే మంజుల లింబావళి దంపతులు రథోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి సబితారెడ్డి సోదరుడు, తాండూరు సిటీకేబుల్ ఎండీ గొట్టిగ నర్సింహారెడ్డి(బాబు) దర్శించుకున్నారు. ఆయనతో నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నాగప్ప ఉన్నారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్‌రెడ్డి, ఈవో శేఖర్‌గౌడ్, పూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జాతరలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నవీన్‌రెడ్డి, ఈవో శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బుడ్డెళ్లి సాయిలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోపాల్, మాజీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బసిరెడ్డి, నాయకులు జయదీప్ రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, సురేష్ బండ్ల నర్సింహులు, పూజారులు శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

వైభవంగా ఈదమ్మ జాతర

దౌల్తాబాద్: మండల కేంద్రంలో వెలిసిన ఈదమ్మ దేవత జాతర శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం వరకు జల్దీ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. శనివారం సాయంత్రం రెట్టపట్ల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

క్రైం కార్నర్

చెరువులో మునిగి బాలుడి మృతి



కేతన్ మృతదేహం

కీసర రూరల్, మే 30 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఆరేళ్ల బాలుడు మృతిచెందాడు. ఈ దుర్ఘటన శుక్రవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధి అంకిరెడ్డిపల్లిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. శామీర్‌పేట్ మండలం ఉప్పర్‌పల్లికి చెందిన కుంటల వెంకటేష్ కుమారుడు కేతన్(6) తన కుటుంబసభ్యులతో కలిసి అమ్మమ్మ వాళ్ల ఊరు అంకిరెడ్డిపల్లికి వచ్చాడు. అమ్మమ్మ వాళ్లంతా కలిసి ఊరికి సమీపంలోని శ్యామల కట్ట చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు. వారితో పాటు వెళ్లిన కేతన్ ప్రమాదవశాత్తు చెరువులోని నీటిలో పడిపోయాడు. గమనించని కుటుంబసభ్యులు కేతన్ కనిపించకపోవటంతో ఇంటికి వెళ్లి ఉండొచ్చని భావించారు. చేపలు పట్టడం ముగించుకుని ఇంటికి వెళ్లి చూడగా కేతన్ కనిపించలేదు. వెంటనే వారు చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువులో తేలియాడుతూ కనిపించాడు. వెంటనే బాలున్ని ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు..



కృష్ణయ్య (ఫైల్)

నవాబుపేట, మే 30 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వట్టిమీనపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గొల్ల కృష్ణయ్య(55) తన పొలం దగ్గర పనులు చేసుకొని రోడ్డు పక్కన నిలబడి ఉండగా శంకర్‌పల్లి నుంచి అతివేగంగా వస్తున్న డీసీఎం ఢీకొట్టింది. గమనించిన స్థానికులు డీసీఎం డ్రైవర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మృతుడికి ఇద్దరు కూతురులు, ఓ కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..



సుధాకర్ (ఫైల్)

నవాబుపేట, మే 30 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపుతప్పి గాయాలపాలైన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో గురువారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు వికారాబాద్ పట్టణంలోని శివరాంనగర్ కాలనీకి చెందిన నాలాపూరం సుధాకర్(43) గురువారం రాత్రి బైక్‌పై మోమిన్‌పేట్ నుంచి వికారాబాద్‌కు వెళ్తుండగా నవాబుపేట మండలంలోని గేటువనంపల్లి గ్రామశివారులో ద్విచక్రవాహనం అదుపు తప్పింది. ఘటనలో తీవ్రగాయాలు కావడంతో వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలు

పరిగి, మే 30 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం శుక్రవారం పరిగిలో చోటుచేసుకుంది. కోట్‌పల్లి మండలం వార్వాల్ గ్రామానికి చెందిన అనంతయ్య, మహేందర్‌లు కలిసి పనినిమిత్తం పరిగికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో వికారాబాద్ వైపు బైక్‌పై వెళుతుండగా, వికారాబాద్ నుంచి పరిగి పట్టణంలోకి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరో ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. మరో ప్రమాదంలో సయ్యద్‌మల్కాపూర్ శివారులో మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ దగ్గర టీవీఎస్‌ను ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రమాదంతో టీవీఎస్‌పై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి.

రియల్ వ్యాపారిపై అట్రాసిటీ కేసు

ఘట్‌కేసర్ రూరల్, మే 30(ఆంధ్రజ్యోతి): తప్పుడు పత్రాలు సృష్టించి ప్లాట్ విక్రయించిన రియల్‌వ్యాపారిపై పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సీఐ రాజువర్మ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామంతపూర్, ఇందిరానగర్‌కు చెందిన పసుల మొగిలయ్య నగరంలోని ఓ హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన ప్లాట్ కోసం ఘట్‌కేసర్ మండలం నారపల్లి, బాబానగర్‌కు చెందిన చెరుకు శివారెడ్డిని సంప్రదించాడు. అతడు కొర్రెముల సర్వేనెంబర్లు 740/పార్టు, 741/పార్టు, 742/పార్టులలోని ప్లాట్ నెంబర్ 1275గల 100గజాల స్థలాన్ని 2019 ఫిబ్రవరి 5న మధ్యవర్తిత్వం వహించి కట్కూరి ప్రభాకర్‌రెడ్డి భూమిని నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో(డాక్యుమెంట్ నంబర్ 1308/2019) మొగులయ్యకు రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ఏకశీలనగర్‌లో తప్పుడుపత్రాలు సృష్టించిన కేసులో రిమాండ్‌కు వెళ్లినట్లు వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలను చదివి, తన ప్లాటుకు సంబంధించిన ఈసీలు, సీసీ కాపీలు తీయగా మోసపోయానని మొగులయ్య తెలుసుకున్నాడు. దీంతో తన భార్య, స్నేహితుడు కృష్ణారెడ్డితో కలిసి వెళ్లి శివారెడ్డిని నిలదీశాడు. దీంతో శివారెడ్డి తమను దుర్భాషలాడుతూ కులం పేరుతో దూషించాడని మొగులయ్య, అతడి భార్య తెలిపారు. తనకు పోలీసులు, రాజకీయ నాయకులు, అధికారులు తెలుసంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో బాధితులు పోచారం పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు చెరుకు శివారెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వ్యక్తిపై దాడి.. నలుగురిపై కేసు

బషీరాబాద్, మే 30(ఆంధ్రజ్యోతి): పాతకక్షలు మనసులో పెట్టుకుని ఓ వ్యక్తిని బంధువులు కర్రతో దాడిచేశారు. ఈ ఘటన మండలంలోని నీళ్లపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పర్వత్‌పల్లికి చెందిన గొట్టిగభీరప్ప నీళ్లపల్లికి బంధువులను శుభకార్యానికి పిలిచేందుకు వెళ్లాడు. ఈక్రమంలో అదే గ్రామంలో ఉంటున్న దాయాదుల కుటుంబసభ్యులు భీరప్ప రాకను గమనించారు. పాతకక్షలతో రగులుతున్న ఆ కుటుంబం భీరప్పపై కర్ర, రాళ్లతో దాడిచేస్తూ కొట్టడంతో తల, చేతిపై తీవ్ర గాయలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబీకులు బాధితుడిని తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు గొట్టిగరాములు, భార్య రాములమ్మ, కుమారులు శివకుమార్, మురిగేశ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

స్వచ్ఛతకు సన్నాహాలు!

(మూడో పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. ఒక్కో జోన్ పరిధిలోకి వచ్చే నివాస గృహాలు, మురుగు కాలువలు, సీసీ రోడ్లు, వాటి పొడవు, పాఠశాల, పంచాయతీ కార్యాలయం, ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం వంటి ప్రభుత్వ సంస్థలు, ఖాళీ స్థలాలను పారిశుధ్య మ్యాప్‌లో చిత్రాల ద్వారా ప్రదర్శించేందుకు సిద్ధం చేశారు. షెడ్యూల్ ప్రకారం ఒక జోన్ పరిధిలోని కార్మికులతో పారిశుధ్య పనులు పూర్తి చేసిన తర్వాత మరుసటి రోజు నుంచి మరో జోన్‌లో పనులు చేపట్టనున్నారు. జోన్ల సంఖ్య ఆధారంగా రొటేషన్ విధానంలో మళ్లీ అదే వరుస జోన్లలో పారిశుధ్య పనులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోనున్నారు. రోజువారీ పారిశుధ్య నివేదిక (డీఎస్‌ఆర్)లో సైతం ఏ జోన్లలో పరిశుభ్రత పనులు చేపడుతున్నారో ఆ జోన్ల ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఎరువు తయారీతో అదనపు ఆదాయం

ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేయడమే కాకుండా ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ఇళ్ల నుంచి సేకరించిన తడి చెత్తతో సేంద్రియ ఎరువును తయారు చేసి దానిని నర్సరీల్లో మొక్కల పెంపకానికి వినియోగించనున్నారు. సేంద్రియ ఎరువు ఎక్కువగా ఉత్పత్తి అయితే ఇతరులకు విక్రయిస్తారు. పొడి చెత్తను తుక్కు దుకాణ నిర్వాహకులకు విక్రయించి వచ్చిన డబ్బులను జనరల్ ఫండ్‌లో జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా రిజిస్టర్ నిర్వహిస్తారు. పంచాయతీల పరిధిలోని నిర్ణయించిన జోన్లలో పారిశుధ్య పనులు ఏ విధంగా కొనసాగుతున్నాయి, సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగం, పొడి చెత్తతో ఏ మేర అదనపు ఆదాయం సమకూరుతున్నదనేది ఎంపీవో, డీఎల్‌పీవో, డీపీవోలు తనిఖీ నిర్వహించనున్నారు.

వ్యతిరేకిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పంచాయతీలను పారిశుధ్య జోన్లుగా విభజించే ప్రక్రియ పూర్తయినా ఇంకా ఈ విధానం అమల్లోకి రాలేదు. పంచాయతీల్లో పారిశుధ్య జోన్ల ఏర్పాటు, అమలుతీరు, బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుండగా ఈ విధానం పట్ల పంచాయతీ కార్యదర్శుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పంచాయతీల్లో జోన్ల ప్రకారం పారిశుధ్య పనులు నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నా ఎప్పటి నుంచి కార్యరూపం దాల్చనుందనేది తెలియాల్సి ఉంది.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

● ఒకే రోజు 52 ట్రాక్టర్ల సీజ్



ఇసుకను సీజ్ చేసిన ఆర్‌ఐ శిరీష

బొంరాస్‌పేట్, మే 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. తాజాగా శుక్రవారం ఒక్కరోజే దుప్‌చర్లలో రెవెన్యూ అధికారులు 52ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశారు. సాయంత్రం రెవెన్యూ ఆర్‌ఐ శిరీష బయన్నగుట్ట దగ్గర డంపు చేసిన 44ట్రాక్టర్‌ల ఇసుకతో పాటు అనవోని శిరీష పొలంలో ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను సీజ్‌చేసి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే శనివారం ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇసుక రవాణాపై తహసీల్దార్ పద్మావతిని వివరణ కోరగా జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రభుత్వ భవన నిర్మాణానికి మూడు ట్రక్కుల ఇసుకను కోరినట్లు తెలిపారు. ఈ మూడు ట్రక్కుల ఇసుక మధ్యాహ్నం రెండు గంటల వరకే దుప్‌చర్ల నుంచి వికారాబాద్‌కు తరలించినట్లు గ్రామస్థులు తెలుసుకొని గట్టిగా ప్రశ్నించడంతో మిగతా 52 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. గురువారం సాయంత్రం ఎస్పీ నారాయణరెడ్డి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఎస్పీ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న నిర్మాణాలకు ఇసుక అవసరం ఉన్నట్లు డీఎస్పీకి కాని, సబ్ కలెక్టర్‌కు కాని అధికారులకు సమాచారం లేకుండా స్థానిక పోలీసులే ఇసుక తరలించినట్లు సమాచారం. ఇప్పటికైనా నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్‌లో అక్రమ ఇసుకరవాణాపై జిల్లాస్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తునికాకు.. కూలీకి గ్రహపాటు

(మూడో పేజీ తరువాయి)

కట్టలు, అల్లాపూర్‌లో 20 మంది కూలీలు 66,350 కట్టలు, రుద్రారం నుంచి 20మంది కూలీలు 30,500 కట్టలు, గట్టేపల్లికి చెందిన 18మంది కూలీలు 52,000 కట్టలు, రాంపూర్‌కు చెందిన 21 మంది కూలీలు 30,000 కట్టలు, రేగొండి నుంచి 20మంది కూలీలులో 30,250 కట్టలు, రాస్నం నుంచి కొందరు 29,000 కట్టల తూనికాకును సేకరించారు. ఇందుకుగాను రూ.10.05లక్షలు కూలీ డబ్బులు కూలీల ఖాతాల్లో జమకావల్సి ఉంది.

రేపిస్తా.. మాపిస్తా

అటవీశాఖ అధికారులు తూనికాకు సేకరణకు సంబంధించి కూలి డబ్బుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి ఆ వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు. అయినా డబ్బులు ఖాతాల్లో జమకాక కల్లెదారుల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నామని కూలీలు వాపోతున్నారు. కూలీ డబ్బులు రేపు వస్తాయని, మాపు వస్తాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారని కల్లెదారులు పేర్కొంటున్నారని వాపోయారు. ఈ విషయమై ధారూరు అటవీ రేంజర్ రాజేందర్‌ను వివరణ కోరగా తూనికాకు సేకరణకు సంబంధించి కూలీ డబ్బుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. శనివారం వరకు కూలీల డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. పరిపాలనపరమైన సమస్యల కారణంగా కూలి డబ్బుల చెల్లింపులో జాప్యం జరిగిందని, కూలీలు ఆందోళన చెందొద్దని కోరారు.

మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ప్రభుత్వం

కొడంగల్ రూరల్, మే 30 (ఆంధ్రజ్యోతి): ముస్లిం, మైనారిటీలను ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ విమర్శించారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా నూతన భవనం నిర్మాణానికి ఆందోళనలు, ధర్నాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రొసీడింగ్‌లు ఇవ్వడమే గానీ పనులు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ.సర్తాజ్‌హుసేన్, షేక్ రుమాన్, మూర్తుజహుసేన్, ఎండీ.అజహర్ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

పరిగి, మే 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యార్థులకు 2025-26 ఏడాదికి సంబంధించి 26,421 పాఠ్య పుస్తకాలకు గాను 23,862 పుస్తకాలు పరిగి ఎమ్మార్సీ కార్యాలయానికి చేరుకున్నాయి. ఈ పాఠ్య పుస్తకాలను శుక్రవారం నుంచే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడాన్ని ఎంఈవో గోపాల్ ప్రారంభించారు. జూన్ 11లోపు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది శ్రీశైలం, మోహన్,చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కులకచర్ల, మే 30 (ఆంధ్రజ్యోతి): ఆటో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ రమేశ్ తెలిపారు. ఆటో యజమానులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. తమ ఆటోలను రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ నిలుపరాదని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. నిబంధనలు పాటించకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాజా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రామమందిర్ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

తాండూరు, మే 30 (ఆంధ్రజ్యోతి): ఇంద్రానగర్‌లో గల రామ మందిర్ పునర్నిర్మాణ శంకుస్థాపన పూజ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు పాల్గొన్నారు.

సీఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

ధారూరు, మే 30(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాని మోదీని, ఆపరేషన్ సింధూర్‌ను అవమానించడం, సైన్యాన్ని అవమానించనట్లేనని ఆయన తెలిపారు. చరిత్రలోనే తొలిసారిగా ఉగ్రశిబిరాలపై దాడులు చేసిన నాయకుడు ప్రధాని మోదీ అని తెలిపారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



తాండూరుకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ జయప్రసాద్‌కు సేవారత్న అవార్డు వరించినందుకు గాను శుక్రవారం తాండూరు గీతా సత్సంగ్ సేవా సమితి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు చల్లా నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవాగారి రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

\- తాండూరు, మే 30(ఆంధ్రజ్యోతి)

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి



బంట్వారం:మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశ్వరరావు

శామీర్‌పేట, మే 30 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో ఉన్న బడీడు పిల్లలను తల్లిదండ్రులు పనుల్లో పెట్టకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆధ్వర్యంలో గ్రామ నాయకులు బండి రాంరెడ్డి, గుర్క కుమార్, మల్లేశ్‌యాదవ్, గాదె వెంకటేశ్, రాజు, క్రిష్ణ, తదితర నాయకులు పెద్దఎత్తున ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట చైతన్య ర్యాలీ నిర్వహించారు.

బంట్వారం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బాడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులులతో కలిసి ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రయ్య, దేవ్యానాయక్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేశం, ప్రకాష్, వెంకటరెడ్డి, రాజు, రఫీ, పెంటయ్య పాల్గొన్నారు.

పూడూరు: నైతిక విలువలకు నిలయాలు ప్రభుత్వ పాఠశాలలని కడుమూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మధు అన్నారు. మండలంలోని కడుమూరులో శనివారంబడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలపై వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన కొనసాగుతుందని, కృత్రిమ మేధా(ఏఐ) సంబంధించిన కంప్యూటర్‌లను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధు, ఉపాధ్యాయులు అనూష, హరీశ్‌బాబు, అనంతయ్య, శ్రీశైలం, శ్రీను, రమేష్, పయ్యామ్, అనంతయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

నవాబుపేట, మే 30 (ఆంధ్రజ్యోతి): అరులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూర్ చేస్తుందని చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం నవాబుపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందించారు. అనంతరం నూతన ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పరమేశ్, పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: అర్హులందరికీ డబుల్‌బెడ్ రూంల ఇళ్లు వస్తాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నగరవాసుల కోసం ప్రతాప్‌సింగారంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూంల ఇళ్లలో స్థానికులకు 10శాతం ఇళ్లు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక కోటాకింద 208ఇళ్లు రావాల్సిఉందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేదంటే ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నత్తి కృష్ణ, బద్దం కుమార్, అబేదా బేగం, పాముకుట్ల ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జోగు జంగమ్మ, రాజు, గ్యార సురేష్, చంద్రమౌళి, మహిళలు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

మర్పల్లి, మే 30 (ఆంధ్రజ్యోతి): 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న తరుణంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు.

వికసించిన బ్రహ్మ కమలం



ఎన్‌ఎఫ్‌సీనగర్ కాలనీలోని ఆలపాటి మల్లిఖార్జున్‌రావు నివాసంలో గురువారం రాత్రి బ్రహ్మకమల పుష్పం వికసించింది. దీంతోపాటు పలు మేపుష్పాలు సైతం వికసించాయి. ఎన్‌ఎఫ్‌సీనగర్ కాలనీ బీ-1లో నివాసం ఉండే ఆలపాటి మల్లిఖార్జున్ నివాసంలో అనేక రకాల తీగజాతి మొక్కలతో పాటు వివిధ రకాల పూల మొక్కలు పెంచుతున్నాడు. - ఘట్‌కేసర్, మే 30 (ఆంధ్రజ్యోతి)

రసాయన ఎరువులతో పర్యావరణానికి ముప్పు

దుద్యాల, మే 30 (ఆంధ్రజ్యోతి): రసాయన ఎరువులతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త టి.రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూర్, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో దుద్యాల మండలంలోని కుదురుమళ్ల రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడి ప్రకృతిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త టి.లక్ష్మణ్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, వేణుగోపాల్, మెరుగు వెంకటయ్య, జ్యోతి, రేణుక, భావన, మాణికేశ్వరి పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

యాలాల: ప్రభుత్వం రైతులకు 50శాతం సబ్సిడీపై అందిస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. 30కేజీల బస్తాలపై 50శాతం సబ్సిడీ పోను రైతులు 2137 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి శ్వేతరాణి, రైతులు పాల్గొన్నారు.

జీలుగకు డిమాండ్

కులకచర్ల: మండలంలో జీలుగ విత్తనాలకు డిమాండ్ ఉంది. రెండు రోజుల కిందట రెండు ఫర్టిలైజర్స్ దుకాణాలకు వందబస్తాలు రాగా అదే రోజు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి రైతులకు పంపిణీ చేశారు. మరుసటి రోజు వ్యవసాయ అధికారులు పర్మిట్‌లు జారీ చేయగా గంట వ్యవధిలోనే దుకాణాల్లో విత్తనాలు ఖాళీ అయ్యాయి. చాలా మంది రైతులు విత్తనాల కోసం వచ్చి ఖాళీ చేతులతో తిరిగి వెళ్లిపోయారు. జీలుగకు డిమాండ్ ఉండటంతో సరిపడే విత్తనాలు మండలానికి రాలేదు. రైతుల డిమాండ్‌ను బట్టి జీలుగ విత్తనాలను సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

సంక్షిప్తంగా..

ఫార్మర్ రిజిస్ట్రీచేసుకోవాలి

బొంరాస్‌పేట్: రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోలప్ప శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రక్త పరీక్ష కేంద్రం ప్రారంభం

చౌడాపూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్ శుక్రవారం నూతన రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్‌కృష్ణ, నాగరాజుయాదవ్, ఎండీ.సలీం, రాజ్‌పుల్లారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన, జాతర

మర్పల్లి: ఈ నెల 31 నుంచి జూన్ 2 వరకు దుర్గమాత విగ్రహ ప్రతిష్టాపన, జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పట్లూర్ దుర్గమాత ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 31న, జూన్ 1, 2వ తేదీల్లో పట్లూర్‌లో దుర్గమాత విగ్రహ ప్రతిష్టాపన, జాతర ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

టీబీ నివారణకు అందుబాటులో మందులు

బొంరాస్‌పేట్: టీబీ నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని టీబీ నివారణ జిల్లా అధికారి రవీంద్రయాదవ్ అన్నారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలోని బురాన్‌పూర్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు.

కొత్త మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కొత్తగా ఉద్యోగ బాధ్యతలను చేపట్టిన కమిషనర్ చంద్రశేఖర్‌ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బండి రాంరెడ్డి, ముద్దపురం కృష్ణగౌడ్, గాదె వెంకటేశ్, శ్రీకర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, వినోద్‌యాదవ్ తదితర నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.

\- శామీర్‌పేట, మే 30 (ఆంధ్రజ్యోతి)